

పెంబి : మందపల్లిలో కూరగాయలు విక్రయిస్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు


ఖానాపూర్‌రూరల్ : గోసంపల్లెలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కడెం : పలువురికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

# బీఆర్ఎస్‌ను గెలిపించండి

- ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఊరూరా నేతల ప్రచారం


పెంబి, నవంబర్ 7 : ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, జడ్పీటీసీ జానుబాయి పేర్కొన్నారు. మంగళవారం మందపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి భుక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, సుధాకర్, నాయకులు విలాస్, రూప్‌సింగ్, గాండ్ల శంకర్, సుతారి మహేందర్, నరేందర్, రమేశ్ పాల్గొన్నారు.

### భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపిద్దాం

ఖానాపూర్ రూరల్, నవంబర్ 7 : ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు గిఫ్ట్‌గా పంపుదామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఖానాపూర్ మండలం గోసంపల్లె, గోడలపంపు గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు విస్తృత ప్రచారం చేపట్టారు. లబ్ధిదా రులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తూము చరణ్, అమంద శ్రీని వాస్, నామెడ ధర్మరాజు, రాజలింగం, లవం గాల శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

కడెం, నవంబర్ 7 : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీ చంద్రయ్య మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆత్మ కమిటీ చైర్మన్ కానూరి సతీశ్, దిల్దార్‌నగర్ సర్పంచ్ బద్దెనపల్లి విజయ-స్టీఫెన్ ఆధ్వర్యంలో మంగళవారం కడెం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయనతో పాటు, మరికొంత మంది నాయకులు పార్టీలో చేరారు. నాయకులు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఖానాపూర్ నియోజక వర్గంలో జాన్సన్‌నాయక్ గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు పల్లె మల్లారెడ్డి, నాయకులు ఎండీ కలీం, రమేశ్ నాయక్, యూత్ మండల అధ్యక్షుడు గౌసొద్దీన్, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎండీ హసీబ్, నబీ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


ఇంద్రవెల్లి : ఎన్నిక ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### ఖానాపూర్‌లో..

ఖానాపూర్, నవంబర్ 7 : మున్సిపల్ ఆరో వార్డు శాంతినగర్ కాలనీలో జరిగిన ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ పాల్గొన్నారు. భూక్యా జాన్సన్ నాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నాయకులు ఖలీల్, మెహ్రాజ్, సోయాబ్, చింటూ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉట్నూర్‌లో..

ఉట్నూర్, నవంబర్ 7 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కర పత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఖానాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ సలీం, రామగిరి వాసు, షౌకత్, అన్సర్, కామెర రాజు, జాడి వెంకటేశ్, జుబేర్, మల్లయ్య, అన్వర్, ఆశన్న, లతీఫ్, సుశీల్ పాల్గొన్నారు.

### ఉట్నూర్ మండలంలో..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 7 : శ్యాంపూర్ గ్రామంలో వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్‌తో కలిసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ డైరెక్టర్ బదావత్ పూర్ణ చందర్ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారం సంతలో కారు గుర్తుకు ఓటు ఓటు వేయాలని ఓటర్లకు అభ్యర్థించారు. లక్కారం పరిధిలోని కేబీ నగర్‌లో సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి నాయ కులతో కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. దంతన్‌పెల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసండ్ల ప్రభాకర్ ప్రచారం చేశారు. చాందూరి, హస్నాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆయా చోట్ల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రషీద్, శ్యాంపూర్ సర్పంచ్ మల్లిక, బీఆర్ఎస్ మండల ప్రదాన కార్యదర్శి సెడ్మకి సీతారం, కాటం రమేశ్, స్వామి, ముకుంద్ రావు, బాబా శ్యాం, సుభాష్, సల్గర్ రవీందర్, హరీశ్, శ్యాం, మర్సుకోల సర స్వతి, సర్పంచ్ భూమన్న, ఉప సర్పంచ్ కోల సత్తన్న, భక్తు రాజన్న, రాజమణి, రంజనాబాయి, భూమన్న, సిడాం సోనేరావు, బలవంత్, ముంజం అనుదీప్, ఆశన్న, కేశవ్, గంగేశ్వర్, ఆశన్న, పోసక్క, దూట మహేందర్, సాజిత్ సిద్దికి, ఎండీ మక్బుల్, గంగరాజు, మల్లయ్య, సులేమన్ యాఫై, వసంత్, నవీన్, యేసు, లచ్చన్న, సత్యం, మోతీలాల్, సందీప్ రెడ్డి, రజాక్, ఎల్లయ్య, ఫారూక్, అజయ్, వసంత్ నాయక్ నాయకులు పాల్గొన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ డైరెక్టర్ బదావత్ పూర్ణ చందర్ నాయక్ శ్యాంపూర్ గ్రామంలో వినూ త్నంగా ప్రచారం నిర్వహించారు. చికెన్ షాపులో చికెన్ కొడుతూ, కుట్టు మిషన్‌పై బట్టలు కుడుతూ, లాండ్రీ షాపులో ఇస్త్రీ చేస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేశారు.


ఉట్నూర్‌రూరల్ : దంతన్‌పెల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

### ఇంద్రవెల్లిలో..


ఇంద్రవెల్లి, నవంబర్ 7 : బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మండలం కేంద్రంతో పాటు శంకర్‌గూడ, ఏమాయికుంట, సమాక, కేస్లాగూడ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఖానాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అంజద్, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సూఫియాన్, మండల ఉపాధ్యక్షుడు ఆరెల్లి రాందాస్, ప్రధాన కార్యదర్శి కనక హన్మంత్‌రావు, వైస్ ఎంపీపీ గోపాల్ సింగ్, మండల కోఆప్షన్ సభ్యుడు మిర్జా జిలానీ బేగ్, సర్పంచ్ జాదవ్ లఖన్ సింగ్, ఎంపీటీసీ మడావి భీంరావు, నాయకులు సర్కాలే శివాజీ, నవాబ్‌బేగ్, వాగ్మారే బాబు, బాలసింగ్, అశోక్ పాల్గొన్నారు.

### సమన్వయంతో పని చేయాలి

ఉట్నూర్, నవంబర్ 7 : ఎమ్మెల్యే అభ్యర్థి గెలిపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ డైరెక్టర్ బదావత్ పూర్ణ చందర్ పేర్కొ న్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని, అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, పార్టీ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, సీనియర్ నాయకుడు దాసండ్ల ప్రభాకర్, సాడిగే రాజ్ కుమార్, ముకుంద్ రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


ఖానాపూర్ : కూరగాయల మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు


ఉట్నూర్‌రూరల్ : ఇస్త్రీ చేస్తూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న పూర్ణ చందర్ నాయక్


ఉట్నూర్‌రూరల్ : : కేబీ నగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

## సిబ్బంది అందుబాటులో ఉండాలి

దస్తురాబాద్, నవంబర్ 7 : ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సరైన వైద్య సేవలందించాలని వైద్యులకు జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళరం ఆయన సందర్శించారు. వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దవాఖానకు వచ్చే రోగులకు వైద్యులపై నమ్మకం కలిగేలా వైద్య సేవలను అందించాలన్నారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులను నిర్వహించి, విస్తరిస్తున్న వ్యాధులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజేందర్, వైద్యుడు కామేశ్వర్, హెచ్‌వీ లలిత, వైద్య సిబ్బంది రాజేందర్, రవి, లక్ష్మి ప్రసన్న, శివ పాల్గొన్నారు.

### ప్రభుత్వ దవాఖానలోనే మెరుగైన సేవలు

ప్రభుత్వ దవాఖానలోనే మెరుగైన సేవలు అందిస్తున్నామని పీహెచ్‌సీ డాక్టర్ కామేశ్వర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ఏఎన్ఎం డేను నిర్వహించారు. గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. హెచ్‌వీ లలిత, సిబ్బంది లక్ష్మీ ప్రసన్న, రాజేందర్, రమ్య,రవి, శివ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఖానాపూర్ టౌన్, నవంబర్ 7 : వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఏ బీ సుజాత మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం ధర రూ. 2203, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2183 చొప్పున ప్రభుత్వం ధర నిర్ణయించిందని పేర్కొన్నారు. దళారులకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోవద్దని, ప్రభుత్వ కొనగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో భూమి అశన్న, తుప్రాన్ శ్రీనివాస్, భూమేశ్, రాఘ వేందర్, రాజేశ్వర్‌రెడ్డి, రైతులు పల్లెర్ల నర్సయ్య, రాయులు తదితరులు పాల్గొన్నారు.